# బాబోయ్ కట్నం వద్దు

విశ్వ మోహిని




"ఆగు!" అన్న అరుపుకి గుమ్మం దగ్గరే నిలుచుండిపోయింది ప్రతిమ.

కొత్త కోడలన్న ఇదయినా లేకుండా రాత్రి పదిన్నర వరకు ఇంటెడు చాకిరీ చేసిన ప్రతిమ, స్నానం చేసి తల్లోకి మల్లెపూలు లేకపోయినా మల్లెపూవులాంటి తెల్లటి వాయిల్ చీర కట్టుకుని, వాలుజడ వేసుకుని, సోగకనులకు కాటుక దిద్దుకుని, మధుర ఊహలతో నిండిన మది పులకిస్తుంటే పాలగ్లాసు పట్టుకుని పడగ్గదిలో అడుగిడబోయింది.

ప్రతిమకు భాస్కరంతో వివాహమయి ఆర్నెల్లయింది. ఏదో పెళ్ళిలో ప్రతిమను చూసి వరించిన కారణంగా కోడల్ని కాపురానికి తీసుకురాలేదు అత్తగారు. లోకులు, తల్లి తండ్రులు కాకుల్లా పొడుస్తుంటే చూళ్ళేక తనంతటతానే అత్తవారింటికి వచ్చిందామె. అయితే అక్కడి వాతావరణం అనుకూలంగా అనిపించలేదు.

అర్థం అయీ అవనట్టు సణుక్కునే అత్తగారూ... పక్షవాతపు రోగిలా క్షణానికో కారణంగా మూతి వంకర్లు తిరిగే ఆడపడుచూ... ఉన్న జాడ తెలీని మెత్తని మావగారూ... తాను వస్తున్నట్లు తెలిసికూడా స్టేషన్‌కి ఎదురు రాకపోయినా, ఇంటి పట్టునయినా వుండకుండా ఆఫీసుకు జారుకున్న భర్తా... అంతా అయోమయంగా అనిపించింది.

"అన్నయ్య పెళ్ళవుతుంది, నీకు ఆడపడుచు కట్నం దండిగా ముడుతుందంటూ తెగ పూరించావు నన్ను, ముట్టాయిగా ముష్టి వేయిరూపాయలు!" అంటూ మూతి మూరెడు త్రిప్పింది ఆడపడుచు, పెళ్ళయిన రెండేళ్ళకే భర్త చెడు తిరుగుళ్ళు మరిగి ఇంట్లోంచి తరిమేయడంతో పుట్టింట్లోనే వుంటోందామె.

"కట్నమైనా సరిగా ముట్టజెప్పలేని పుట్టు దరిద్రులు-లాంఛనాలు కూడా ఏం జరుపుతారులే, నా పిచ్చిగాని!" అంటూ తిట్టుకుంది అత్తగారు కసిగా.

ఆ తల్లీ కూతుళ్ల ఈసడింపులకు, తన పుట్టింటి వారిని చేస్తున్న అవమానానికీ ప్రతిమ కళ్లలో నీళ్లు చిప్పిల్లేవి అసహాయతతో, ఉక్రోషంతో,

అంతలోనే ఇటుపైన ఇది నా ఇల్లు. వీళ్లు నా వాళ్లు. ఏమన్నా భరించక తప్పదు. బాధపడడం అనవసరం అని మనసుకు నచ్చజెప్పుకోబోయేది.

"నువ్వా గదిలో అడుగు పెట్టడానికి వీల్లేదు. నీ బాబుకి రాసి కట్నం సొమ్ము, లాంచనాలూ తెప్పించేంత వరకు నిన్ను పడగ్గదిలో అడుగుపెట్టనివ్వను" అంటూ పురిమింది అత్తగారు. తెల్లబోయిన ప్రతిమ, "ఏమిటీ ఈవిడ ఉద్దేశ్యం? నన్ను నా భర్త నుంచి విడదీస్తుందా?" అనుకునే సరికి గుండె దడదడలాడింది. ఆ నాటి నుంచీ స్టోర్‌రూంలో చాపే గతయిందామెకి.

కట్నంకోసం అత్తగారి వేధింపు నానాటికీ అధికం కావడంతో మానసికంగా అలసిపోయిందామె.

"అప్పుడే నువ్వొచ్చి ఆర్నెలయింది. అప్పనంగా కూర్చుని తిందామనుకుంటున్నావేమో, ఆ పప్పులేమీ వుడకవ్. నీ బాబుకి ఉత్తరం రాయమంటే రాయనని భీష్మించు కూర్చున్నావు. చెప్పినమాట వినకపోతే కిరసనాయిలు పోసి తగలబెట్టడం ఖాయం నిన్ను" అంటూ ఓ రోజున వార్నింగిచ్చేసింది అత్తగారు.

ఆ మర్నాడు ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లొచ్చిన కోడలిమీద విరుచుకు పడిందావిడ. "అయ్యో, అయ్యో! అయినింటి కోడలివి, అత్తచాటు దానివి. చెప్పా చేయకుండా ఊరంతా బలాదూర్ తిరుగుతున్నావు. సిగ్గులేదటే? అంటూ జుట్టు పట్టుకుంది.

తీసుకొచ్చిన కిరసనాయిలు డబ్బా, అగ్గిపెట్టె అక్కడ పెట్టింది ప్రతిమ. "ఇవిగో, వీటికోసమే దుకాణానికి వెళ్ళాను" అంది తాపీగా, జుట్టు విడిపించుకుని.

"అవ్వ! ఇవెందుకే, నీమీద వేసుకుని తగలేసుకోడానికా?"

"కరెక్టుగా చెప్పారత్తయ్యా! అందుకోసమే తెచ్చాను వీటిని" అంది ప్రతిమ. "మీరు పెట్టే హింసలతో విసుగెత్తిపోయాను. కన్నె కలలతో, కడివెడు ఆశలతో ఈ ఇంట అడుగు పెట్టిన నన్ను నా భర్తతో కాపురం చేయకుండా చేశారు మీరు. జీవితంపైనే వెగటుపుట్టించారు. అందుకే ఈ నిర్ణయానికొచ్చాను.... ఈ రోజు నుంచీ మీరు నన్ను కట్నం కోసం వేధించినా, నా భర్త నుంచి నన్ను వేరు చేసినా ఈ కిరసనాయిలు వొంటిమీద పోసుకుని నిప్పంటించుకుంటాను. ఆ పాపం, నేరం-రెండూ మీకు చుట్టుకుంటాయి."

"ఆ....ఆ.... ఏవిటే నీ పొగరు? నువ్వు చస్తే పీడాపోతుంది! నా కొడుక్కి చక్కటి సంబంధం చూసి మరో పెళ్లి చేస్తాను ఏమనుకుంటున్నావో!" అంది అత్తగారు నోరేసుకుపడుతూ.

"ఆ సంగతి నాకూ తెలుసు. అందుకే ఇప్పుడు వస్తూ వస్తూ నా పరిస్థితి అంతా కంప్లైంట్ రాసి కవర్లో పెట్టి ఓ స్నేహితురాలికి ఇచ్చొచ్చాను..."

ఉలిక్కిపడింది అత్తగారు. "ఏమిటే మర్యాదస్తుల్ని వీధిలో అల్లరి పెడదామనుకుంటున్నావా?" అంది కంగారుగా.

"ఆ... నా మరణం ఎట్టి పరిస్థితుల్లో సంభవించినా అందుకు మీరే బాధ్యులనీ, కట్నంకోసం నన్ను మీరే చంపారనీ వివరంగా రాసిచ్చాను పోలీసుల పేరిట. నేను చనిపోయినట్టు తెలియగానే పోలీసులొచ్చి మీ అబ్బాయితో సహా మిమ్మల్నందరినీ అరెస్టుచేసి తీసుకుపోతారు. నన్ను హత్యచేసిన నేరానికి మీ అందర్నీ ఉరి తీస్తారు" అంది ప్రతిమ.

"ఆ....ఆ...ఏమిటే నీ వాగుడు?"

ఒణికిపోయిందావిడ. ఆడబిడ్డ సన్నగా ఏడ్పు ఆరంభించింది.

"వాగుడు కాదు, యధార్థమిది. ఈ క్షణం నుంచీ కట్నం కోసం మీరు నన్నేమాత్రం బాధించినా వెంటనే కిరసనాయిలు పోసుకుని అంటించుకుని చచ్చిపోతాను. ఆ విషయం గుర్తుంచుకోండి."

"ఒసే! అనవసరంగా మమ్మల్ని రచ్చకీడ్చకే. నిన్నేమీ చేయంగాని ఆ ఉత్తరం ఎవరికిచ్చావో తెచ్చెయ్యవే" అంది అత్తగారు ఏడ్పుగొంతుతో.


"మీలో నిజంగానే మార్పువచ్చినట్లు నాకు


## ఎవరేమన్నా వినం!

'కోయి మేరే దిల్ సే పూచె' చిత్రంలో ఈషా, ఆఫ్తాబ్‌ల ప్రేమ ముదిరి పాకాన పడిందన్న వార్త బాలీవుడ్‌లో భగ్గుమంటున్నా, ఇద్దరూ పట్టించుకోవడం మానేశారు.

ఈ మధ్య మరో కొత్త వాదన మొదలు పెట్టారు. "మా పేరెంట్స్‌కి నమ్మకం వున్నప్పుడు ఎవరేమనుకుంటే మాకేం, డోంట్ కేర్" అంటున్నారు ఈ ప్రేమ జంట.

*(రెక్కలు తెగినంత వరకు ఎగరనీయండి!)*







# తారల జీవితాలు పూల పాన్పులా?

తారల జీవితాలు పూల పాన్పులనుకుంటాంగాని అది కాదు. ముళ్ళ పాన్పే. ఒక్కోసారి జీవితం మీద విరక్తి పుడుతుంది. ఒక్కోసారి జీవితమే లేకుండా, బలవంతంగా ప్రాణాలు తీసుకునే తారలు వున్నారు. అందుక్కారణం వాళ్ళు స్వతహాగా ఎమోషనల్‌గా ఫీలవడమే. ఎమోషన్స్ మధ్య బతకడమే! ఈ తారల అనుభవాల్ని సరదాగా ప్రియదత్త పాఠకులతో పంచుకుందాం!

**రేఖ :** నా బ్యాగ్రవుండ్ ఎలాంటిదో మీ అందరికీ ప్రత్యేకించి చెప్పవలసిన పని లేదు. అయితే బాలీవుడ్‌లోకి ప్రవేశించిన దక్షిణాది తారగా సెన్సేషనల్ సక్సెస్‌లు చవి చూశాను. అయితే జీవితంలో ఘోరంగా ఫెయిలయిపోయాను.

మీరు లక్ష చెప్పండి! మగవాళ్ళు మాయగాళ్ళు. చాలా మందికీమాట వర్తిస్తుంది. అయితే మాయగాళ్ళు కాదని నమ్మిన వ్యక్తిని మనసారా ప్రేమించాను. అతనెవరో ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు. అతనికి యాక్సిడెంట్ అయ్యిందంటే తిరుపతి కొండ నడిచి కూడా ఎక్కాను. అయితే భగవంతుడు కూడా కనికరించలేదు. నేను ప్రేమించే హృదయం నాకు దక్కలేదు. నా ప్రేమలో స్వార్థం వుందని నాకు తెలుసు. కాని 'మనసూ' వుంది. ఆ మనసులో శాశ్వతంగా ఒక్కరికే చోటుంటుంది. ఎందరో జీవితంలో పరిచయం కావచ్చు, పోవచ్చు. కాని అది మనసుకి సంబంధించిన పరిచయం కాదు. అందుకే తారల జీవితాలు పూలపాన్పులు కావు. ముళ్ళపాన్పులు కూడా. అవి రిలాక్స్ అవ్వనివ్వవు. మొండిగా బతకడమే శరణ్యం! అంటోంది రేఖ.



**డింపుల్ కపాడియా :** 'ప్రేమ' ని నమ్ముతాను. కాని ప్రేమించే వ్యక్తుల్ని నమ్మను. నా జీవితంలో ప్రేమ ఆకర్షణేమో అని ఆలశ్యంగా తెలిసింది. అది తెలుసుకునేసరికి నా బ్రతుకు తెల్లారిపోయింది. ఇద్దరు బిడ్డల తల్లిగా మిగిలాను. బాబీ సినిమాతో దేశంలోనే కాదు ప్రపంచం అంతా ఎంత గొప్ప కీర్తి ప్రతిష్టలు సంపాదించానో అందరికీ తెలుసు. అయితే అదే నా పాలిట శాపమైంది. ఓ సూపర్‌స్టార్ నన్ను లవ్ చేస్తున్నానంటూ వెంటపడ్డాడు.కవితలు చెప్పాడు. కథలు చెప్పాడు. నిజమేనని నమ్మేశాను. ఈ రోజు ఆలోచించి ప్రయోజనం లేదు. అయితే నేను, నాకు పట్టిన గతే నా బిడ్డలకి పట్టకూడదని అనుకున్నాను. అయితే ఇది ఆచరణలో పెట్టేలోగా నా బిడ్డలు నా చెయ్యి దాటిపోయారు. అయితే నేను బాధపడను... జీవితంలో విధి ఆడుతున్న వింత నాటకం చూసి ఎంజాయ్ చేస్తాను. నా దృష్టిలో ఎవరయినా బెస్ట్ స్క్రీన్‌ప్లే రైటరంటూ వున్నారంటే అది ఒక్క భగవంతుడే!

ఇదీ ఈ ఇద్దరు తారల అంతరంగ మధనం.

నమ్మకం కలిగేంతవరకు ఆ ఉత్తరం అక్కడే వుంటుంది అత్తయ్యా."

నెత్తీ నోరు బాదుకుంటూ భర్తకి ఫిర్యాదు చేసింది అత్తగారు. "అది మీ ఆడవాళ్ల విషయం. నేనేం చేయను?" అనడమే కాక, ఆమధ్య కట్నం కోసం కోడళ్లను హింసించి చంపిన అత్తగార్లు ఎందరికి ఉరిశిక్ష పడిందోకూడా ఏకరువు పెట్టాడాయన. దాంతో మరింత బెంబేలెత్తిపోయి కొడుకును పిలిచిందావిడ. "నేనేం చేయనే? పెళ్లయిన రెండేళ్లలోపున ఆడపిల్ల ఏ కారణంగా చనిపోయినా దాన్ని కట్నం చావుకిందే పరిగణించి సాక్ష్యాలు అవసరం లేకుండానే అత్తింటివారందర్నీ అరెస్ట్ చేసి ఉరేయవలసిందిగా ఆ మధ్య చట్టం కూడా చేసింది ప్రభుత్వం. అది చస్తే ముందుగా ఉరితీసేది నన్నే!" అన్నాడు కొడుకు.

ఘొల్లుమంటూ ప్రతిమ కాళ్లమీద పడ్డారు తల్లీ కూతుళ్ళు. "మాకు బుద్ధి వచ్చిందమ్మా. ఇంకెప్పుడూ కట్నం ఊసు ఎత్తంగాక ఎత్తం. ఈ రోజు నుంచీ నువ్వు నీ భర్తతో కాపురం కూడా చేసుకోవచ్చును. దయచేసి నువ్వు మాత్రం ఏ అఘాయిత్యానికీ తలపడకు" అంటూ ప్రాధేయపడ్డారు.

"అలాగే అత్తయ్యా! మీరంతా మంచిగా వుంటే, నా కాపురం నన్ను సవ్యంగా చేసుకోనిస్తే చావాల్సిన అవసరం నాకెందుకు కలుగుతుంది?" అంది ప్రతిమ.

ఆ సమయంలో అనుకోకుండా ప్రతిమ తండ్రి కూడా వచ్చాడు ఊరినుంచి. వియ్యంకులతో, "ఇదిగో కట్నం సొమ్ము తెచ్చాను. ఆలస్యానికి క్షమించాలి!" అన్నాడు పైకం ఇవ్వబోతూ.

పక్కలో బాంబు ప్రేలినట్లుగా అదిరిపడి, "బాబోయ్, కట్నమే? మాకొద్దు!" అంటూ అరిచింది అత్తగారు. తెల్లబోయి చూసిన వియ్యంకుడితో నవ్వుతూ జరిగిందంతా చెప్పారు ప్రతిమ మామగారు. కూతురి తెలివితేటలకి తెగువకు తండ్రి మెచ్చుకోలుగా చూస్తుంటే మదిలో 'అంతా మీ చలవే మావయ్యా!' అనుకుంటూ మామగారివంక గౌరవాభిమానాలతో చూసింది ప్రతిమ.

'క్రెడిట్ అంతా నాకే ఇచ్చేయకమ్మా. ఇందులో మావాడిక్కూడా వాటా వుంది మరి!' అన్నట్టు మందహాసం చేశారు మామగారు.

❋